GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 191 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 31-12-2024 | పేజీలు : 3

తెలంగాణలో 10 మంది ఐపీఎస్ అధికారులు బదిలీ

టి మీడియా, డిసెంబర్ 30,హైదరాబాద్ :

తెలంగాణలో తాజాగా 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను బదిలీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్(2021), రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి(2021), ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్(2022), కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య(2022), జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి(2022), భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా నగ్రాలే శుభం ప్రకాశ్(2022), నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా(2022), దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక(2022) బదిలీ అయ్యారు.

మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ అసెంబ్లీ ఘన నివాళులు

టి మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో:

భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు తెలంగాణ అసెంబ్లీ ఘన నివాళులు అర్పించారు.. ఈనెల 26న కన్నుమూసిన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ సోమవారం ప్రత్యేకంగా సమావేశమైంది.. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను సభ గుర్తు చేసుకుంది. మన్మోహన్ తీసుకువచ్చిన కొన్ని చట్టాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడంతోపాటు.. నీతి, నిజాయితీ గల నాయకుడు అంటూ ప్రశంసించింది.. తెలంగాణ అసెంబ్లీ ప్రతేక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.. మాజీ ప్రధాని మన్మోహన్‌కు తెలంగాణ ప్రజలు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.. ఆయనకు సంతాపం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు తెలపింది.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాన్ని ప్రపంచంతో పోటీపడేలా చేసిన గొప్ప ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అంటూ కొనియాడారు సీఎం రేవంత్ రెడ్డి.. మాజీ ప్రధాని మన్మోహన్‌తో తెలంగాణకు ఉన్న బంధం ఎప్పటికీ మరిచిపోలేనిదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు గుర్తుండేలా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. సభ్యుల సూచన మేరకు అవసరమైతే మరో చోటకు మారుస్తామంటూ పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, చట్టం మన్మోహన్ సింగ్ ఘనత అని ప్రశంసించారు. అందరికి ఆధార్ మన్మోహన్ హయాంలోనే మొదలైందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ఆయన హయాంలో ఆమోదం పొందిందన్న సీఎం.. తెలంగాణ ప్రజలు మన్మోహన్‌కు రుణపడి ఉంటారని అన్నారు.

ఆ ఘనత మన్మోహన్‌కే దక్కుతుంది.. భట్టి విక్రమార్క

అందరికి ఆహార భద్రత చట్టం తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్‌కే దక్కుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలో ఎంతో మార్పు తీసుకువచ్చిందన్న భట్టి.. కరోనా సమయంలో ఉపాధి హామీ గ్రామీణులను ఆదుకుందని అన్నారు. భూమి లేని వారికి అటవీ హక్కుల చట్టం భరోసానిచ్చిందని భట్టి విక్రమార్క తెలిపారు.

బీఆర్ఎస్ మద్దతు.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు..

తెలంగాణ అసెంబ్లీలో మన్మోహన్‌కు సంతాపం తెలుపుతూ సీఎం రేవంత్ ప్రవేశపెట్టిన తీర్మానానికి బీఆర్ఎస్ మద్దతు ప్రకటించింది. మన్మోహన్‌కు భారత రత్న ఇవ్వాలన్న తీర్మానానికి మద్దతు ఇస్తూనే ఢిల్లీలో పీవీ నరసింహో రావు మెమొరియల్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాలన్నారు కేటీఆర్. భారతరత్న పురస్కారానికి మన్మోహన్ పూర్తిగా అర్హులని.. నీతి, నిజాయితీ గల నాయకుడు మన్మోహన్‌సింగ్ అంటూ పేర్కొన్నారు. డా.మన్మోహన్ సింగ్ నిరాడంబర మనిషి అని.. మన్మోహన్ సింగ్ ప్రతిభను గుర్తించింది తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావే అంటూ పేర్కొన్నారు. మన్మోహన్ కేబినెట్‌లో ఏడాదిన్నరపాటు మంత్రిగా కేసీఆర్ పనిచేశారని.. మన్మోహన్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు మన్మోహన్‌కు కడసారి నివాళి అర్పించేందుకు ఢిల్లీ వెళ్లిన తమను ఓ అంశం కలిచివేసిందన్నారు కేటీఆర్. మాజీ ప్రధానులు అందరికి మెమొరియల్ ఉన్నా.. పీవీ ఎందుకు ఉండదు అంటూ అసెంబ్లీ వేదికగా ప్రశ్నించారు.

రాజకీయాల్లో పని తీరే ప్రామాణికం

- నాగబాబు మంత్రి పదవి గురించి స్పందించిన పవన్ కల్యాణ్

టి మీడియా, డిసెంబర్ 30,మంగళగిరి:



రాజకీయాల్లో పని తీరే ప్రామాణికమని, కలిసి పనిచేసిన వారిని గుర్తించాల్సిన బాధ్యత తనకు ఉందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. సోమవారం (డిసెంబరు 30) మంగళగిరిలో ఆయన మీడియా నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. తన సోదరుడు, జనసేన నాయకుడు అయిన నాగబాబుకు మంత్రి పదవి అన్న విషయంలో స్పందించారు. మాకు బ్యాక్‌గ్రౌండ్ లేకున్నా అన్నయ్య చిరంజీవి సొంతంగా ఎదిగారు. ఇప్పుడు మా తర్వాతి జనరేషన్? పిల్లలకు ఒక బ్యాక్‌గ్రౌండ్ అంటూ ఉంది. మనతో ప్రయాణం మొదలుపెట్టి పనిచేసిన వారిని నేను గుర్తించాలి. అన్నయ్య నాగబాబు నాతో పాటు సమానంగా పనిచేశారు. వైసీపీ నేతలతో కూడా తిట్లు తిన్నారు. పార్టీ కోసం నాగబాబు బలంగా నిలబడ్డారు. ఇక్కడ కులం, బంధుప్రీతి కాదు పనిమంతుడా కాదా? అన్నది మాత్రమే చూడాలి. మొదటగా ఎంపీ అభ్యర్థిగా ప్రకటించి తర్వాత నాగబాబును తప్పించాం"మనోహర్, హరిప్రసాద్ లాంటి నాయకులు మొదటి నుంచి పార్టీ కోసం పనిచేశారు. ఎవరికి ప్రతిభ ఉందో చూసి వాళ్లకు పార్టీలో పదవులు ఇస్తాం. ఈ విషయంలో మీరెందుకు వైఎస్? జగన్‌ను అగడలేదు? కేవలం పవన్ కల్యాణ్‌ను మాత్రమే ఎందుకు అడుగుతున్నారు? మొదటగా నాగబాబు ఎమ్మెల్సీగా ఎన్నికవుతారు. మంత్రి పదవి ఏది అనే విషయంలో తర్వాత చర్చ చేస్తాం. నాగబాబు త్యాగం గుర్తించి రాజ్యసభకు పంపుదాం అనుకున్నాం కానీ కుదరలేదు తర్వాత ఎమ్మెల్సీ అనుకున్నాం. కందుల దుర్గేష్?ది ఏ కులమో నాకు తెలియదు. ఆయన పనితీరు నచ్చి ఆయనకు క్యాబినెట్?లో చోటు కల్పించా. రాజకీయాల్లో కులం కాదు పని తీరే ప్రామాణికం" అని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు.

జనవరి 1 నుంచి ఈ 3 రకాల బ్యాంక్ అకౌంట్లు క్లోజ్

- రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలు

టి మీడియా, డిసెంబర్ 30,ఢిల్లీ:

బ్యాంక్ ఖాతాదారులకు బిగ్ అలర్ట్. దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాంక్ ఖాతాలను ప్రభావితం చేసే కీలకమైన మార్పులను 2025 జనవరి 1న ఆర్?బీఐ అమలు చేయనుంది. అందుకే ఈ మార్పులపై అవగాహన ఉండటం, ఆలస్యం కాకముందే మేల్కోవడం చాలా అవసరం. లేకపోతే మీ బ్యాంక్ ఖాతా యాక్సెస్?ను కోల్పోయే ప్రమాదం ఉంది.బ్యాంకింగ్ లావాదేవీల భద్రత, పారదర్శకత, సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో మూడు రకాల బ్యాంక్ ఖాతాలను మూసివేయాలని ఆర్?బీఐ నిర్ణయించింది. వ్యవస్థను క్రమబద్ధీకరించడం ద్వారా మోసపూరిత కార్యకలాపాలను, ముఖ్యంగా బ్యాంక్ ఖాతా హ్యాకింగ్?ను అరికట్టడం, బ్యాంకింగ్ రంగంలో డిజిటలైజేషన్, ఆధునికీకరణను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో జనవరి 1 నుంచి క్లోజ్ కానున్న 3 రకాల బ్యాంక్ ఖాతాలు ఏవో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

డార్మాంట్ అకౌంట్లు

డార్మాంట్ అకౌంట్ అంటే రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు ఎటువంటి లావాదేవీలు జరగని ఖాతా. మోసపూరిత కార్యకలాపాల కోసం తరచుగా ఇలాంటి ఖాతాలను లక్ష్యంగా చేసుకుంటారు హ్యాకర్లు. డార్మాంట్ అకౌంట్లను దుర్వినియోగం చేసి సొత్తును కొల్లగొట్టే అవకాశం ఉంది. ఖాతాదారులను, బ్యాంకింగ్ వ్యవస్థను రక్షించడానికి ఆర్?బీఐ డార్మాంట్ అకౌంట్లను క్లోజ్ చేయాలని నిర్ణయించింది.

ఇన్‌యాక్టివ్ అకౌంట్లు

నిర్దిష్ట వ్యవధిలో (సాధారణంగా 12 నెలలు లేదా అంతకంటే ఎక్కువ) లావాదేవీలు జరపని ఖాతాలను ఇన్‌యాక్టివ్ అకౌంట్లుగా పరిగణిస్తారు. ఖాతా భద్రతను మెరుగుపరచడానికి, మోసపూరిత ప్రవర్తన ప్రమాదాన్ని తగ్గించే ప్రయత్నాలలో భాగంగా ఈ ఖాతాలను కూడా ఆర్?బీఐ క్లోజ్ చేయనుంది. మీకూ ఇలాంటి ఇన్‌యాక్టివ్ అకౌంట్ ఉంటే వెంటనే యాక్టివేట్ చేసుకోవడం తప్పనిసరి.

జీరో బ్యాలెన్స్ అకౌంట్లు

ఎక్కువ కాలం పాటు జీరో బ్యాలెన్స్ కొనసాగించే ఖాతాలు కూడా క్లోజ్ కానున్నాయి. అటువంటి ఖాతాల దుర్వినియోగాన్ని అరికట్టడం, ఆర్థిక నష్టాలను తగ్గించడం, కస్టమర్లు తమ బ్యాంకులతో క్రియాశీల సంబంధాలను కొనసాగించేలా ప్రోత్సహించడం ఆర్‌బీఐ లక్ష్యం. అంతేకాకుండా కేవైసీ నిబంధనలను బలోపేతం చేయడం కూడా ఈ చర్య ముఖ్య ఉద్దేశం.

కేవైసీ అప్డేట్

రెండేళ్లుగా లావాదేవీలు జరపని ఖాతా(డార్మాంట్ అకౌంట్)ను యాక్టివేట్ చేయడానికి వెంటనే కేవైసీని పూర్తి చేయాలి. బ్యాంక్ లేదా ఆన్‌లైన్‌లో బ్యాంకు ఖాతా కేవైసీని అప్డేట్ చేసుకోవచ్చు. దీంతో మీ బ్యాంకు ఖాతా ఇన్ యాక్టివ్?గా మారకుండా ఉంటుంది. బ్యాంక్ అకౌంట్లు యాక్టివ్?గా ఉండాలంటే ఎప్పటికప్పుడు కేవైసీ వివరాలను అప్డేట్ చేస్తూ ఉండాలి. అలాగే బ్యాంకు ఖాతాలో మినిమమ్ బ్యాలెన్స్?ను మెయింటెన్ చేయాలి. లేదంటే అవి ఇన్‌యాక్టివ్ అయ్యే ప్రమాదం ఉంది.

"రియల్ ఫైట్‌లు"

- "పుడమి" పుట్టి ముంచింది
- ఇండో ఖతర్‌కి తాళాలు
- కొణిజర్ల కేంద్రంగా వైట్ కాలర్ క్రైమ్‌లు

టీ మీడియా, డిసెంబర్ 30, ప్రత్యేక ప్రతినిధి:







ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం కొంతమంది వైట్ కాలర్ నేరాలకు అడ్డాగా మారింది. 2015లో రూ. కోట్లు విలువ చేసే నకిలీ మిర్చి విత్తనాలు అక్కడి కోల్డ్ స్టోరేజులలో పట్టుబడ్డాయి. గత ఏడాది ఎస్ఆర్ఆర్ మిల్లు యాజమాన్యం సివిల్ సప్లయ్ అధికారుల సహకారంతో చేసిన సుమారు రూ. 100 కోట్లు సీఎంఆర్ ధాన్యం కుంభకోణం బయటపడింది. (మిల్లు వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది).అవి అన్ని అట్లా ఉండగా, ప్రస్తుతం పుడమి, ఇండో ఖతర్ రియల్ వెంచర్లపై తీవ్రస్థాయిలో తాజా అక్రమాల ఆరోపణలు బయటకు వచ్చాయి. పుడమి అనే రియల్ సంస్థ "పుట్టి ముంచింది" అని బాధితులు బాధ వ్యక్తం చేశారు. ఇండో ఖతర్ కార్యాలయానికి తాళాలు వేసి, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆరోపణలకు గురైన వారు అంతా స్థానికేతరులు, సమాజంలో ఉన్నత ఆర్థిక స్థాయి కలిగిన వ్యక్తులుగా గుర్తించారు.

పుట్టి ముంచిన పుడమి

పుడమి డెవలపర్స్ పేరుతో విజయవాడ కేంద్రంగా ఒక రియల్ ఎస్టేట్ సంస్థ 2003లో ప్రారంభమైంది. విజయవాడ, విశాఖ, రాజమండ్రి, కొత్తగూడెం, ఖమ్మంలో కార్యాలయాలను గుప్తా అనే వ్యక్తి ఆధ్వర్యంలో ప్రారంభించారు. కనీసం ఫారం రిజిస్ట్రేషన్, జీఎస్టీ లాంటివి తమ వెబ్‌సైట్‌లో, బ్రోచర్లు, రసీదులపై కనిపించడం లేదు. ఖమ్మం వైరా రోడ్‌లో సోనోవిజన్ షాప్ పైన కార్యాలయం ప్రారంభించి, కొణిజర్ల మండలం తనికెళ్ల వద్ద అభివృద్ధి కోసం అగ్రిమెంట్ చేసుకున్న స్థలాన్ని తమదిగా చూపి వందల మంది వద్ద ప్లాట్ల పేరిట లక్ష నుండి 5 లక్షల వరకు అడ్వాన్స్‌లు వసూలు చేసింది.

పుడమి సన్‌రైజ్ సిటీలో ప్లాట్ అంటూ ఖమ్మం జిల్లా ముదిగొండలో నివాసం ఉండే వి. యుగంధర్ వద్ద లక్ష రూపాయల నగదు 14 మార్చి 2020లో తీసుకున్నారు. రసీదు 1వ నంబర్ పుస్తకంలోని 13వ నంబర్ రసీదు ఇచ్చారు. సంస్థకు ప్రభుత్వ పరమైన అనుమతులు లేని మ్యూన్యువల్ రసీదు ఇచ్చారు. భాణాల పూర్ణచందర్ రావు అనే వ్యక్తి వద్ద రూ. 1,95,000 నగదు తీసుకుని బుక్ నంబర్ 2లో 1వ రసీదు 18 మార్చి 2020న ఇచ్చారు. ఈ విధంగా 4 ఏళ్లలో కోట్లు వసూళ్లు చేశారు. 4 ఏళ్లు అయినా డబ్బులు ఇచ్చిన వారికి ప్లాట్లు లేవు, ఆఫీస్ కూడా లేదు, ఫోన్లు పనిచేయడం లేదు. గుప్తా అడ్రస్ లేదని బాధితులు టీ మీడియాకు తెలిపారు. వెంచర్ వద్దకు వెళితే "అది తనది" అని గిరి అనే వ్యక్తి పేర్కొన్నాడని అన్నారు. మోసపోయిన వారిలో రైతులు, ఉద్యోగులు, హెూమ్ గార్డులు లాంటి చాలా మంది ఉన్నారు. భూమి అభివృద్ధి పేరుతో గుప్త తెలుగు రాష్ట్రాల్లో భారీ మోసాలు చేసినట్లు తెలుస్తోంది.

ఇండో ఖతర్ ఆఫీసుకు తాళం

కొణిజర్ల మండలం తనికెళ్ల వద్ద ఇండో ఖతర్ ఆఫీస్ తమదేనని, కార్యాలయం వెళితే దాడి చేశారని ముళ్ల కిషోర్ అనే వ్యక్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనుచరులతో కలిసి ఆఫీస్‌కు తాళం వేశారు. 180 ఎకరాల్లోని గ్రీన్ ల్యాండ్ డెవలపర్స్‌లో 10 ఎకరాలను ఇండో ఖతర్ పోలిశెట్టి గిరి అనే వ్యక్తికి అభివృద్ధి కోసం ఇచ్చామని చెప్పారు.

అందులో 1800 గజాల్లో ఆఫీస్ ఏర్పాటుచేయగా దానిని గిరి అక్రమించినట్లు ప్రధాన ఆరోపణ. ఇది ఇలా ఉండగా ఇండో ఖతర్ నిర్మాణాల కోసం గిరి పేరున గ్రామ పంచాయితీ ఇచ్చిన సుమారు 150 పత్రాల్లోని వివరాలు తప్పులు తడకతో ఉన్నాయి. చట్ట విరుద్ధమైనవిగా ఉన్నాయి. నిర్మాణ అనుమతి పత్రాల్లో పేర్కొన్న సర్వే నంబర్లు కొన్ని రెవెన్యూ రికార్డుల్లో నేటికీ సాగుభూమిగానే ఉన్నాయి. అయినా అక్కడి నిర్మాణాలకు రిజిస్ట్రేషన్లు, బ్యాంకు రుణాలు వచ్చాయి. ఇండో ఖతర్ కూడా పుడమిలాగే భూమి అభివృద్ధి సంస్థ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చట్ట విరుద్ధంగా చేస్తోందని ముళ్ల కిషోర్ ఫిర్యాదు పత్రం ద్వారా స్పష్టం చేస్తోంది. మొత్తంగా, కొణిజర్ల మండలం స్థానికేతరులైన, సమాజంలో పెద్దలుగా చలామణి అవుతున్న కొంతమంది వైట్ కాలర్ నేరాలకు అడ్డాగా మారిందని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వారానికి 4 సిఫార్సులకు అనుమతి

- తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలు పై చంద్రబాబు

టీ మీడియా, డిసెంబర్ 30,అమరావతి :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీల సిఫార్సు లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించినట్లుగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు.సోమవారం ఏపీ సీఎం చంద్రబాబుతో టీటీడీ ఛైర్మన్? బీఆర్ నాయుడు సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై చంద్రబాబుతో చర్చించారు. వారానికి 4 సిఫార్సు లేఖలను అనుమతించేందుకు చంద్రబాబు అంగీకరించినట్లుగా బీఆర్ నాయుడు తెలిపారు. వారానికి 2 బ్రేక్ దర్శనాలు, రెండు 300 రూపాయల దర్శనానికి సంబంధించిన లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అనుమతి ఇచ్చారని బీఆర్ నాయుడు వెల్లడించారు.వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్న టీటీడీ : అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు కొలువై ఉన్న తిరుమల శ్రీవారి ఆలయంలో పది రోజుల పాటు జరగనున్న వైకుంఠ ద్వార దర్శనానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమం జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజుల పాటు రోజుకు దాదాపు 70,000 పైగా భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేలా దేవస్థానం అధికారులు చర్యలు చేపట్టారు. రూ.300 రూపాయల స్పెషల్? ప్రవేశ దర్శనం టికెట్లను ఇప్పటికే ఆన్‌లైన్?లో విడుదల చేసింది. రోజుకు 40 వేల టికెట్ల చొప్పున 10 రోజులకు 4 లక్షల సర్వదర్శన టోకెన్లను తిరుపతిలో 8, తిరుమలలో ఒక కేంద్రం ద్వారా టికెట్లను జారీ చేయడానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లను చేస్తోంది. తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 10 రోజుల శ్రీవాణి టికెట్లను ఇప్పటికే అధికారులు ఆన్?లైన్?లో విడుదల చేశారు. 10 రోజుల స్పెషల్? ఎంట్రీ దర్శన్ టోకెన్లను ఆన్?లైన్?లో విధానంలో జారీ చేస్తారు. 10 రోజులకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుపతిలో ఎనిమిది సెంటర్లు, తిరుమలలో ఒక కేంద్రంలో సర్వదర్శనం టోకెన్లు జారీ చేస్తారు.

రైతుల ఆందోళనతో స్తంభించిన పంజాబ్

- 163 రైళ్లు రద్దు

టి మీడియా, డిసెంబర్ 30,పంజాబ్:

రైతు డిమాండ్ల పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు సంఘాలు సోమవారం పంజాబ్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నదాతల డిమాండ్లను నెరవేర్చాలంటూ పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా , సంయుక్త కిసాన్ మోర్చా బంద్ చేపట్టింది. ఈ బంద్‌తో రాష్ట్రం మొత్తం స్తంభించిపోయింది.రైతులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొన్నారు. వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు మూతపడ్డాయి. రోడ్డు, రైలు మార్గాలను రైతులు దిగ్బంధించారు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్, బటిండాలోని రాంపురా ఫుల్, మొహాలీలోని ఐఐఎస్ఈఆర్ చౌక్ వద్ద ఎయిర్‌పోర్ట్ రోడ్డు, కురాలి రోడ్ టోల్ ప్లాజా, లాల్రూ సమీపంలోని అంబాలా %-% ఢిల్లీ హైవే, ఖరార్ %-% మొరిండా హైవే సహా కీలక మార్గాలను రైతులు దిగ్బంధించారు.పంజాబ్ అంతటా ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మూతపడ్డాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200కిపైగా రోడ్లను రైతులు బ్లాక్ చేశారు. దీంతో రవాణా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరోవైపు రైతుల బంద్ రైళ్ల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఢిల్లీ పంజాబ్ మధ్య రాకపోకలు సాగించే దాదాపు 163 రైల్వే సర్వీసులకు రద్దయ్యాయి.విమానాలు, వైద్య, పెళ్లి, ఉద్యోగ ఇంటర్వ్యూ సహా అత్యవసర సేవలను బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. రైతుల బంద్ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మొహాలి జిల్లా అంతటా దాదాపు 600 మంది పోలీసు సిబ్బంది మోహరించారు. సీనియర్ పోలీస్ అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి.

సినిమా వాళ్లతో రేవంత్‌రెడ్డి సెటిల్మెంట్

- అల్లు అర్జున్ వ్యవహారంపై స్పందించిన మాజీమంత్రి కేటీఆర్

టి మీడియా, డిసెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో:

అల్లు అర్జున్ వ్యవహారంపై స్పందించిన మాజీమంత్రి కేటీఆర్, ?ప్రచారం కోసమే సినిమా వాళ్ల గురించి సీఎం రేవంత్?రెడ్డి మాట్లాడారని ఆరోపించారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ప్రయత్నించారని ధ్వజమెత్తారు. అటెన్షన్, డైవర్షన్ కోసమే సీఎం రేవంత్‌రెడ్డి పాకులాడారని వ్యాఖ్యానించారు. ఇవాళ ఆయన మీడియాతో చిట్?చాట్ నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ వ్యవహారంపై స్పందించిన ఆయన, సినిమా వాళ్లతో సెటిల్మెంట్ చేసుకొని ఇప్పుడు రేవంత్?రెడ్డి మాట్లాడట్లేదని ఆరోపించారు. గురుకులాల్లో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు, ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని డిమాండ్? చేశారు. రైతులు, చేనేతల మరణాలపైనా సీఎం రేవంత్?రెడ్డి స్పందించాలని ఉద్ఘాటించారు. అందరికీ కనీసం రూ.25 లక్షల పరిహారం చెల్లించాలని డిమాండ్? చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేసులతో భయపెట్టాలని చూస్తోందని, వాటిని కచ్చితంగా ఎదుర్కొంటామని అన్నారు. తన కేసుల్లో ఈడీ దూకుడుగా ఉందన్న ప్రచారం జరుగుతోందని తెలిపారు. 420 గ్యారంటీలు అమలు చేసే వరకు వదిలిపెట్టమని స్పష్టం చేశారు. పీఏకి దిల్లీలో మెమోరియల్ ఏర్పాటు చేయాలని డిమాండ్? చేశారు. పీఏకి న్యాయం జరిగే వరకు కొట్లాడతామని ఉద్ఘాటించారురక్షణ కవచంలా బీజేపీ ఎంపీల వైఖరి : రైతుభరోసా పేరుతో ప్రభుత్వం మోసం చేయబోతోందని మాజీమంత్రి కేటీఆర్? ఆరోపించారు. ఈ ప్రభుత్వం తమకంటే ఎక్కువగా అప్పులు చేసిందని వ్యాఖ్యానించారు. ఓఆర్ఆర్ లీజు రద్దు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్? చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్, డైవర్షన్ చేస్తోందని విమర్శించారు. జమిలి ఎన్నికలతో పెద్దగా నష్టం లేదని, ఇబ్బంది ఉండదని తెలిపారు.

సంక్రాంతికి ఇంకో మోసం :

కాంగ్రెస్ క్యాడర్ కూడా ప్రశ్నిస్తోందని, ప్రజలు 6 గ్యారెంటీలు గురించి ప్రజలు అడుగుతున్నారని క్యాడరే మాట్లాడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్? పేర్కొన్నారు. రైతు భరోసా పేరుతో సంక్రాంతికి ఇంకో మోసం చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేదని చెప్పారు. వాళ్ల మనిషిని కోర్టుకు పంపి బీసీ రిజర్వేషన్లు ఆపేందుకు ప్రభుత్వం యత్నించిందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వానికి రక్షణకవచంలా బీజేపీ ఎంపీల వైఖరంటూ ధ్వజమెత్తారు. అమృత్ టెండర్లపై బీజేపీ ఎంపీలు, కేంద్రం నోరు విప్పట్లేదని నిలదీశారు.

మతోన్మాదులను కటినంగా శిక్షించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి

టీ మీడియా,డిసెంబర్ 30,గోదావరిఖని :

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ లోని ప్రభుత్వ పాఠశాల దళిత ప్రధానోపాధ్యాయులు రాములు పై భక్తి ముసుగులో దాడి చేసిన మతోన్మాదులను కటినంగా శిక్షించాలని కోరుతూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా,మండల,పట్టణ కేంద్రాల్లో నిరసనలకు పిలుపునివ్వడం జరిగింది .ఇందులో భాగంగా సోమవారం గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం వద్దనున్న అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ చిత్ర పటాలు, నల్లజెండాలతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ గత 3,4 రోజుల క్రితం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కు గూడ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి తాడువుతున్న అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థినిని తరగతి గదిలో నిల్పోబెట్టినారని కొంత మంది అసత్యపు పోస్టులు సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో సుమారు 50 మంది అయ్యప్ప మాలలు ధరించి మరికొందరితో కలిసి వచ్చి గురువు రాములు పై దాడి చేశారు రాములు క్షమాపణ చెప్పినప్పటికీ అంతటి ఆగకుండా విద్యార్థి కాళ్ళు మొక్కించారు.దీంతో పాటు అక్కడున్న అయ్యప్ప మాలలు ధరించిన వారి కాళ్ళు కూడా మొక్కించడం జరిగింది.ఈ ఘటనను సీఐటీయూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. గురువు దేవుడితో సమానం అంటారు కదా మరి ఆ దేవుడితో కాళ్ళు మొక్కించడం ఏంటని మతోన్మాదులను ప్రశ్నించారు.గతంలో కూడా

నిజామాబాద్ జిల్లా వర్ని లో ఇలాంటి ఘటన జరిగిందని అక్కడకూడా విద్యార్థులకు శాస్త్రీయ భావాలు బోధిస్తున్నారు టీచర్ ను బయటికి తీసుకువచ్చి గుళ్ళోకి లాక్కెళ్లి బలవంతంగా దేవుడికి మొక్కించడం జరిగిందని అన్నారు. ఈ మధ్య కాలంలో పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు.ఇవన్నీ చూస్తుంటే బిజెపి,ఆరెస్సెస్ మూకలు కావాలనే దళితులపై,గురువులపై ఈ రకమైన దాడులకు తెగబడుతున్నదని అన్నారు.మతోన్మాదాన్ని దేశంలో పెంచి పోషిస్తుందని అన్నారు.మతోన్మాదుల ఆటలు సాగనివ్వమని అన్నారు.గురువులకు సీఐటీయూ అండగా ఉంటుందని అన్నారు. భక్తి ముసుగులో గురువుపై దాడి చేసిన దుండగులను అరెస్టు కటినంగా శిక్షించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, నాయకులు శివకుమార్,సతీష్ కుమార్,రాజయ్య, శ్రీనివాస్,సమీర్,శివ, లక్ష్మణ్,పీర్ మహ్మద్, దీప,మహేశ్వరి, సుజాత, అంజలి,వాణి, రజిత, వర లక్ష్మీ, నర్సమ్మ, సరిత భాగ్య లక్ష్మి,రాజ్య లక్ష్మి,రమ,రాము, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు

- కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమర్పించిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి స్పందించి ఉపకేంద్ర నిర్మాణానికి సంబంధించి రూ 1 కోటి 63 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీఓ నెం 345 ప్రకారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణంతో కర్నే తాండ లిఫ్ట్ ప్రారంభమవుతుందని దాంతో ఖిల్లా ఘనపూర్ లోని జంగమ్మయాపల్లి, దొంతికుంటా తండా కర్నెతండా షాపూర్, మామిడామాడా, లట్టుపల్లి లోని 6 తాండలకి 4400 ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు అందజేయవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ ఉపకేంద్ర నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయడానికి కృషిచేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహకి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి కి, ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విరాళాలు సేకరించి ఇవ్వడం అభినందనీయమం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా విద్యార్థులు మానవతా దృక్పథంతో వరద బాధితులకు విరాళాలు సేకరించి ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసించారు.వరద బాధితుల సహాయార్థం వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సామాజిక బాధ్యతగా , స్వచ్ఛందంగా సేకరించిన విరాళాలు రూ. 6,21,100/- (ఆరు లక్షల ఇరువై ఒక్క వేల ఒక వంద) , ఈ మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించడం జరిగింది. అట్టి విరాళాల వివరాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా బహిర్గతం చేయడం జరిగింది. విరాళాలు సేకరించిన విద్యార్థులను, సహకరించిన ప్రిన్సిపాల్స్ ను, ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ను జిల్లా కలెక్టర్ అభినందించారు.

సధర్ల్యాండ్‌కు యస్.బి.ఐ.టి విద్యార్థుల ఎంపిక

టి మీడియా, డిసెంబర్ 30,ఖమ్మం:

ప్రముఖ బహుళజాతి సంస్థ సదర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ కు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఎస్ బి ఐ టి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం వర్చువల్ గా నిర్వహించిన అర్హత పరీక్షలో సి.యస్. ఈ.సి.ఈ కు చెందిన 14 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం చేసే ప్రదేశంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని వారు సూచించారు.కన్సల్టెంట్ అసోసియేట్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్లేస్మెంట్లో గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వూలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేశారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనంగా 2.40 నుండి 2.70 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు.టెక్నికల్ నాలెజ్జ్ తో పాటు ఆంగ్ల భాష పై కూడా పట్టు సాధించాలని, కమ్యునికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లో మెళకువలు నేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాఎఎ జి. రాజ్ కుమార్ తెలిపారు. ప్రస్తుత తరుణంలో బహుళజాతి

కంపెనీలలోనే కాకుండా మధ్య స్థాయి కంపెనీలలోను ఆంగ్లం తప్పని సరి అయ్యిందని అని తెలుపుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండి సబ్జెక్టుతో పాటు కమ్యునికేషన్ పై దృష్టి సారించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సధర్ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ హెచ్.ఆర్. అనుషా తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

- 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు

టీ మీడియా,డిసెంబర్ 29,రామగుండం క్రైమ్:

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు సోమవారం హెచ్చరించారు.ఈ సందర్భంగా గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు మాట్లాడుతూ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల్లో చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని, ప్రజలకు ఇబ్బందులు కలిగించ వద్దని సూచించారు. వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, రాష్, రాంగ్ రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడడం, రోడ్లుపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆక స్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దన్నారు.

ముదిగొండ మండల ప్రజలకు డిసెంబర్ 31 సందర్భంగా పోలీసువారి హెచ్చరిక

టీ మీడియా, డిసెంబర్ 30, ముదిగొండ :

డిసెంబర్ 31 రోజు రాత్రి ఒంటి గంట తర్వాత ఎవరు కూడా అనవసరంగా రోడ్లపై తిరగకూడదు. అర్ధరాత్రి ఒంటిగంట లోపు కూడా,మద్యం సేవించి, వాహనాలని రోడ్లపై నడపరాదు. వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి విపరీతమైన శబ్దాలు చేస్తూ, బైక్ రేసింగ్ లు చేయడం నిషేధం రోడ్లపై కేక్ కటింగ్స్ గాని, బాణాసంచా కాల్చడం గాని, మద్యం సేవించి చిందులు వేయటం కానీ, రోడ్లపై విచ్చలవిడిగా తిరగడం గాని చేయకూడదు. అసాంఘిక నృత్య ప్రదర్శనలకు, %ణజీ% లకు అనుమతి లేదు. లి 31తేది రాత్రి ముదిగొండ మండలం లోని ప్రతి గ్రామ సెంటర్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. పట్టుబడిన వాహనాలను సీజ్ చేయడం వలన జరిమానా, జైలు శిక్ష కూడా పడుతుంది. ముఖ్యంగా, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు, డిసెంబర్ 31 పేరుపై అనవసరమైన ఆర్భాటాలకు పోయి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. లి మీకు నిర్దేశించిన స్థలాలలో మాత్రమే డిసెంబర్ 31 వేడుకలు చేసుకోండి. డిసెంబర్ 31 అనేది మీ కుటుంబంలో సంతోషం నింపుతూ కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలికే విధంగా, మీరందరూ మీ కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని ఓ. మురళి, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ముదిగొండ పోలీస్ స్టేషన్.వారి విజ్ఞప్తి.

కేంద్ర మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

- వామపక్షాల డిమాండ్

టీ మీడియా,డిసెంబర్ 30,గోదావరిఖని :

గోదావరిఖనిలో వామపక్షాల దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా పేదలకు అండగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ దేవుడికి మొక్కిన పుణ్యముంటది అంబేద్కర్ కి మొక్కటం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యానాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోసోమవారం రోజున దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై.యాకయ్య, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసి జిల్లా నాయకులు ఐ.క్రిష్ణ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్,సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ చంద్రన్న వర్గం జిల్లా కార్యదర్శి కే విశ్వనాథ్ లు పాల్గొని మాట్లాడుతూ... రాజ్యాంగ మీద వ్యతిరేకతతో ఆర్ఎస్ఎస్ పనిచేస్తున్నది దాని కుట్రలో భాగంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానపరిచే విధంగా కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడాడు ఒక్క క్షణం కూడా కేంద్ర మంత్రి పదవిలో ఉండే అర్హత అమిత్ షా కి లేదు. తక్షణమే బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకొని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్షాల నేతలు వేల్పుల కుమారస్వామి,ఈదునూరి నరేష్,తూళ్ళ శంకర్,ఎల్ భీమయ్య,ఏ.మహేశ్వరి, ఇనుగాల రాజేశ్వర్, ఈ.రాజేందర్,దామక లచ్చన్న,బిక్షపతి,మేరుగు చంద్రయ్య,ఎం. దుర్గయ్య,నర్సయ్య, గుండెటీ మల్లేశం,ఎస్.తిరుపతి,ఎడ్ల రవికుమార్, భూషణం, పి రమేష్,శివ,సతీష్,రాజయ్య, సమీర్, శ్రీనివాస్,దీప,సుజాత,మహేశ్వరి,వాణి, అంజలి,కలువల రాయమల్లు,ప్రసాద్, సంపత్,అన్వేష్. తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని జయప్రదం చేయాలి

- పోస్టర్ లాంచ్ చేసిన శివ నాయక్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాల్లో సోమవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 3 వ తేదీన సావిత్రి బాయ్ పూలే జయంతి ని జయప్రదం చేయాలని సావిత్రిబాయి పోస్టర్లు లంచ్ చేసిన బహుజన విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకులు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాటం చేసిన సంఘ సంస్కర్త స్రి విద్యా కోసం పాటు పడిన జ్ఞాన వనిత భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వనపర్తి జిల్లాలో 3 తేదీన జయప్రదం చేయాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కార్యదర్శి అరవింద్ స్వామి, బీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోల రాము పాల్గొన్నారు.

బేడ బుడగ జంగాల జెండా ఆవిష్కరణ

జిల్లా యూత్ అధ్యక్షుడు కడమంచి శేఖర్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా పట్టణంలో బి జె హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సిరిగిరి మన్యం జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ వనపర్తి జిల్లా అధ్యక్షుడు విభూతి నారాయణ ఆదేశాల మేరకు సోమవారం వనపర్తి జిల్లా పట్టణ కేంద్రంలోని బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి 23వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షుడు కడమంచి శేఖర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గగనం సతీష్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వ పాలకులు బేడ బుడగ జంగం జాతిని విద్యా ఉద్యోగ రాజకీయ అన్ని రంగాల్లో అనగ దొక్కినాయి. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు బేడ బుడగ జంగాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బేడ బుడగ జంగం జాతి మేల్కొని మనం ఉద్యమం పోరాటంతో ప్రభుత్వం మెడల్ నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఉన్న మన హక్కులను మన వాటను దక్కించుకోవాలి అన్నారు. అదేవిధంగా బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి స్థాపించి 23 సంవత్సరాలు కావస్తుంది. ఈ యొక్క హక్కుల పోరాట సమితి దేశ వ్యాప్తంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాలలో జాతి బలోపేతం చేసుకున్నాం. ఇకనుండి ఎంతో ఐక్యమత్యంతో ముందుకు సాగి అన్ని రంగాల్లో జాతిని అభివృద్ధి చేసుకుందామని అన్నారు.ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ తో బేడ బుడగ జంగాలు కు 7% వాటా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి తిరుపతయ్య, రాష్ట్ర కోఆర్డినేటర్ కడమంచి ఆనంద్, రాష్ట్ర ఉద్యోగ యూనియన్ నాయకులు తూర్పాటి సురేష్, జిల్లా కార్యదర్శి సిరివాటి మురళి, జిల్లా నాయకులు విభూతి చంద్రయ్య, అశ్వ వెంకటేష్ కడమంచి చంద్రమౌళి, కడమంచి శివ , యూత్ నాయకులు కొండపల్లి నీలకంఠం, కొండపల్లి రాజు గగనం శంకర్ ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్యం జాతీయ అధ్యక్షుడు కోడిగంటి నరసింహ జిల్లా అధ్యక్షుడు విభూతి నారాయణ కి రాష్ట్ర నాయకులకు యావత్ బేడ బుడగ జంగం సమాజానికి బి జె హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కడమంచి శేఖర్ ఉద్యమ అభినందనలు తెలిపారు.

సబ్ స్టేషన్ పనులను మంజూరు చేయించిన జిల్లెల చిన్నా రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

గతం ప్రభుత్వంలో ప్రారంభించిన కర్నే తండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు సంబంధించిన ఎలక్ట్రికల్ లైన్ , సబ్ స్టేషన్ పనుల ప్రారంభం కోసం తెలంగాణా ప్రభుత్వం జిఓ.345, ద్వారా ఒక కోటి 64 లక్షల రూపాయలను విడుదల చేసింది. దీని ద్వారా ఆగిపోయిన కర్నే తండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలోనే ఎలక్ట్రికల్ లైన్, సబ్ స్టేషన్ పనులను ప్రారంభించి వచ్చే వాన కాలం నాటికి కర్నే తండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను పూర్తి చేసి గిరిజన తండాలకు సాగు నీరు ఇస్తామని చిన్నా రెడ్డి తెలిపారు. త్వరలోనే కర్నే తండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ను సందర్శిస్తానని చిన్నారెడ్డి తెలిపారు .కర్నే తండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా మామిడిమాడ, లట్టుపల్లీ , షాపూర్ గ్రామాలతో పాటు దాదాపు 10 గిరిజన తండాలలోని 5 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. గత కొంతకాలంగా ఎలక్ట్రికల్ పనులు నిలిచిపోయిన కారణంగా పంపుల పని ఆగిపోయిందని చిన్నా రెడ్డి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ దృష్టి కి తీసుకుపోయిన వెంటనే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయించారు. కృష్ణ నాయక్, మాజీ ఎంపీపీ పీన నాయక్, మన్యం గౌడ్ మాజీ సర్పంచ్ లు చిన్నా రెడ్డి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ కి ధన్యవాదాలు తెలిపారు.

ముందస్తూ చర్యలతో నేరాల అదుపు

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తూ చర్యలతో వనపర్తి జిల్లా పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మీడియా సమావేశంలో తెలియజేశారు.వనపర్తి జిల్లాలో 2024 సంబంధించి వార్షిక నివేదిక మీడియా సమావేశాన్ని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయములో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి పోలీసులు ముందస్తూ ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని ఎస్పీ తెలిపారు.ఈ వార్షిక నివేదిక కార్యక్రమంలో వనపర్తి ఏ ఆర్, అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి, ఉమా మహేశ్వర్, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, డిసిఆర్బి ఎస్సై, రవి ప్రకాష్ పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు

- తుడుందెబ్బ ఆధ్వర్యంలో పచ్చా జెండాలు పాతుతం

టీ మీడియా, డిసెంబర్ 30,అశ్వారావుపేట:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బఆధ్వర్యంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములును గుర్తించి సర్వే చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగినది,వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ భూములు కొన్ని వేల ఎకరాలు కబ్జాకు గురై ఉన్నవి,పలుమార్లు తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చినా...కబ్జా గురయ్యాయని పలు పత్రికలలో వార్తలు వచ్చిన వారీ మీద ఇప్పటి వరకు చర్యలు తీసుకున్నది లేదు,ఏజెన్సీ ప్రాంతంలో మా చట్టాలను తుంగలో తొక్కుతూ కొందరు కబ్జా రాయుళ్లు భూకబ్జాలకు పాల్పడుతున్నారని,వారికి సహకరిస్తున్న ప్రభుత్వ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని,కబ్జాకు గురైన ప్రభుత్వ భూముల పై రెవెన్యూ అధికారులు స్పందించనీ ఎడల తుడుం దెబ్బ ఆధ్వర్యంలో భూమి లేని నిరు పేదలను కలుపుకొని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములపై పచ్చజెండాలు పాతుతామని తంబల్ల రవి హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో బండారు సూర్యనారాయణ, వాసం పోలయ్య,కారం నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ

టీ మీడియా,డిసెంబర్ 29,రామగుండం క్రైమ్:

సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు

- 31న విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- జిల్లా ఎస్పీ శ్రీ.రావుల గిరిధర్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ప్రజలు సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా ప్రజలకు సూచించారు.నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయాని నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని,అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

పోలీసుల వారి సూచనలు, నిబంధనలు

డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. డిసెంబర్ 31వ తేదీన జిల్లా వ్యాప్తంగా డీజే లు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం .

మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం .

న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా రావుల గిరిధర్ ప్రజలకు సూచించారు. అదే విధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలందరికీ పోలీసు శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

యూనియన్ బ్యాంకు లో దొంగతన ప్రయత్నం

టీ మీడియా, డిసెంబర్ 30 ,ఆత్మకూరు :

వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ లో అర్ధరాత్రి దొంగల హల్చల్ ..బ్యాంకు లాకర్ తెరిచేందుకు ప్రయత్నించిన దొంగల విపలయత్నం.. వెనుదిరిగిన దొంగలు, సిసి ఫుటేజ్ హార్డ్ డిస్క్ మాత్రం తీసుకెళ్లిన దుండగులు, సీసీ ఫుటేజ్ హార్డ్ డిస్క్ తీసుకెళ్లడంతో ఎలాంటి ఆధారాలు లేవని, బ్యాంకు మేనేజర్ శివశంకర్ తెలిపారు, బ్యాంకులో ఎలాంటి పత్రాలు గాని, నగదు గాని, బంగారు ఆభరణాలు గాని, చోరీ జరగలేదని, మేనేజర్ తెలిపారు, జిల్లా బ్యాంక్ అధికారులకు, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చామని మేనేజర్ తెలిపారు. లాకర్ లో సొమ్ము డబ్బులు ఉండడంతో ఊపిరి పిల్చుకున్న అధికారులు. వేలిముద్రలు సేకరించిన క్లూ టీం, జాగిలాలతో సమాచారం సేకరిస్తున్న పోలీసులుయూనియన్ బ్యాంకు రాత్రి గుర్తుతెలియని దుండగులు బ్యాంకు వెనుక బాగాన ఉన్న కిటికీని తొలగించి బ్యాంకు లోకి చొరబడి బ్యాంకులో ఉన్న సీసీ కెమెరా వైర్లను కత్తిరించి, బ్యాంకులో ఉన్న లాకర్ రూమ్ ని ఓపెన్ చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నించి, ప్రయత్నం విఫలం కావడంతో తిరిగి వెళ్ళిపోయిన దుండగులు,వరుసగా రెండు రోజులు సెలవు రావడంతో సోమవారం ఉదయం బ్యాంకు ఓపెన్ చేసి చూడగా సీసీ కెమెరా కేబుల్స్ కత్తిరించి ఉండటంతో, అనుమానం వచ్చిన మేనేజర్, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు బ్యాంకుకు చేరుకొని, ఉన్నత అధికారులకు సమాచారంతో, జిల్లా బ్యాంక్ అధికారులు, బ్యాంకు వద్దకు చేరుకొని, విచారణ చేపట్టే చేపట్టారు, వనపర్తి డిఎస్పి సంఘటన స్థలానికి చేరుకొని క్లూ టీం, జాగిలాలతో సమాచారాన్ని సేకరిస్తున్నారు, ఉన్నత అధికారులు సహాయంతో బ్యాంకు మేనేజర్ బ్యాంకులో ఎలాంటి నగదు కానీ, సొమ్ము కానీ పోలేదని, సమాచారం, బ్యాంకులో ఎలాంటి నగదు, బంగారం పోకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ఖాతాదారులు.

449 కిలోల గంజాయి దహనం..

టీ మీడియా, డిసెంబర్ 30,తల్లాడ :

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేట గ్రామ సమీపంలోని ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్‌లో వద్ద ఎక్సైజ్ పోలీసులు 449 కేజీల గంజాయిని దహనం చేశారు. దాని విలువ కోటి 12 లక్షలుగా ఉంటుందని పోలీసులు వెల్లడించారు.ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ పోలీసులు రూ.449 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న గంజాయిని తల్లాడ మండలం నరసరావుపేట గ్రామంలో దహనం చేశారు.

అభివృద్ధి ప్రణాళికపై ఎర్రబోడులో గ్రామసభ

టీ మీడియా, డిసెంబర్ 30,కారేపల్లి :

కారేపల్లి మండలం ఎర్రబోడులో అభివృద్ధి ప్రణాళికపై గ్రామసభను నిర్వహించారు. కార్యదర్శి రాజేశ్వరీ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఏఈ నాగయ్య గ్రామస్తుల నుండి అభివృద్ధి పనులకు ప్రతిపాధనలు తీసుకున్నారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ మాట్లాడుతూ ఎర్రబోడు పంచాయతీ ఐక్యత, అభివృద్ధికి చిహ్నంగా ఉందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో గ్రామాభివృద్ధికి గ్రామస్తులు కలిసి కట్టుగా ముందుకురావాలని కోరారు. అభివృద్ధిలో ఎర్రబోడును మోడల్ పంచాయతీగా నిలపటానికి అందరం కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు కుర్సం కృష్ణకుమారి, ఉమాదేవి, సావిత్రి, గ్రామపెద్దలు కుమ్మరి నాగేశ్వరరావు, దమ్మాలపాటి సుధాకర్, సీతమ్మ, ధనమ్మ, సత్యావతి, జ్యోతి, రోజా, జీపీ సిబ్బంది రాము, రమేష్, వజ్జా భాస్కర్, ఐనాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గన్నారు.

పీఆర్టీయు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

టీ మీడియా, డిసెంబర్ 30,కారేపల్లి :

పీఆర్టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కారేపల్లి హైస్కూల్‌లో అవిష్కరించారు. క్యాలెండర్‌ను ఎంఈవో డీ.జయరాజు, నోడల్ అధికారి కే.శ్రీనివాసరావులు అవిష్కరించారు. ఈసందర్భంగా పీఆర్టీయు మండల అధ్యక్షకార్యదర్శులు బాలిన వెంకటరెడ్డి, వాంకుడోత్ మంగీలాల్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్టీయు నిరంతర పోరాటాలఫలితంగా సంఘం పట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయు నాయకులు కమల, సాల్మన్ రాజ్, కనకరాజు,నరసింహా, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పీఎస్ఆర్ యూత్ నేత ధోనీ జన్మదిన వేడుక

- అనాధలకు అన్నదానం

టీ మీడియా, డిసెంబర్ 30,కారేపల్లి :

పీఎస్ఆర్ యూత్ కారేపల్లి మండల అధ్యక్షులు సామాజిక సేవకర్త జర్పుల ధోనీ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జీ తంబూరి దయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు సమక్షంలో కేక్‌కట్ చేశారు. ధోనీకి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ధోనీ జన్మదినం సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు.అనాధలకు అన్నదానం చేశారు. పోలంపల్లిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేశారు. నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, నాయకులు తొగర శ్రీను, గుగులోత్ బాబు నాయక్, సర్వన్ నాయక్, భద్రు నాయక్, హేమ్లా నాయక్, కిషోర్ పాల్గొన్నారు.

హాకీ టోర్నమెంట్‌లో జిల్లా జట్టు రన్నర్స్

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

రాష్ట్ర స్థాయి సీఎం కప్ హాకీ టోర్నమెంట్లో ఫైనల్ మ్యాచ్ సంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలా మధ్య హెూరా హెూరి గా డ్రా తో మ్యాచ్ కొనసాగింది. 8 సెకండ్స్ పెనాల్టీ కార్నర్స్ లో రెండు ఒకటి తో మహబూబ్ నగర్ జిల్లా రన్నర్స్ గా నిలిచారు. ఫైనల్ మ్యాచ్ లో క్రీడా కారులను తెలంగాణా రాష్ట్ర శాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ముఖ్య అతిధిలు గా విచ్చేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మర్రి జంగిరెడ్డికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 30, వనపర్తి బ్యూరో :

మాజీ ఎమ్మెల్యే మర్రి.జనార్ధన్ రెడ్డి తండ్రి జంగిరెడ్డి గారి దశదిన కర్మ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నేరెళ్ల గ్రామం వారి స్వగృహంలో జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

అంబేద్కర్ సంఘం వ్యవస్థపక సభ్యులు యాకూబ్ మృతి

టీ మీడియా, డిసెంబర్ 30,కారేపల్లి :

కారేపల్లి మండల అంబేద్కర్ సంఘం వ్యవస్థాపక సభ్యులు, ప్రముఖ కోడిగుడ్ల వ్యాపారి బత్తుల యూకూబ్(58) సోమవారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరిస్థితి విషమించి మృతి చెందారు. ఆయన భార్య రోజామణి అంగన్‌వాడీ టీచర్, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని అంబేద్కర్ సంఘం నాయకులు చెవుల వెంకటేశ్వర్లు, ఆదెర్ల రాములు, జీవన్‌లాల్ యువసేన రాష్ట్ర నాయకులు అజ్మీర వీరన్న, ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు, తురక నారాయణ లు సందర్శించి నివాళ్లు అర్పించారు.

ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

టీ మీడియా, డిసెంబర్ 30,ఖమ్మం:

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి. మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు

టీ మీడియా డిశంబర్ 30, వెల్గటూర్:

మండలంలోని కిషన్ రావుపెట గ్రామానికి చెందిన గౌరు అంకిత్ %చెంద్రయ్య (20) అనే యువకుడు దాతల సహాయం కోసం దీనస్థితిలో ఎదురు చూస్తున్నాడు.గత15 సంవత్సరాల క్రితం తల్లిదండ్రుని కోల్పోయాడూ.వారిది నిరుపేద కుటుంబం,దినసరి కూలి పని చేస్కుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇంతలో విధి వైపరీత్యం వల్ల గత మూడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా దాతల సహాయంతో ఆపరేషన్ చేయించుకున్నాడు. అతను కోలుకొని కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు.గత నాలుగు రోజుల క్రితం ఆదే కాలు ఇన్ఫెక్షన్ అయి కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో చేరాడు. అక్కడి డాక్టర్ లు ఆపరేషన్ కు లక్ష40వేల రూపాయలు అవుతుందని తెలిపారు. బాధితుడు ఆర్థికంగా లేకపోవడంతో చికిత్స చేయించుకోలేని పరిస్థితి లొ వుండి దాతలు సహాయం చేయాలనీ ఫోన్ పే కానీ గూగుల్ పేకాని చేసిఆర్థిక సహాయం అందించాలని తనను ఆదుకోవాలని దీనమైన స్థితిలో వేడుకుంటున్నాడు.ఈ క్రింది నంబర్ లకు ఫోన్ పే గూగుల్ పే ద్వారా తనకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటున్నాడు. 7981319649, 9652373734.

సమగ్ర భూ సర్వే చేపట్టాలి

- రైతు భరోసా జాప్యం తగదు
- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

టీ మీడియా, డిసెంబర్ 30,ఖమ్మం:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి -2024 కేసిఆర్ ప్రభుత్వం రూపొందించిన ధరణి -2020 కంటే మెరుగైన ఆర్వో ఆర్ గా ఉండవచ్చు కానీ భూ సమస్యలు మొత్తం పరిష్కారం చేయలేదు అని , సమగ్ర భూ సర్వే మాత్రమే భూ సమస్యలు కు సమగ్ర పరిష్కారం అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం ఖమ్మం సుందరయ్య భవన్లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో లో భూములు సమగ్ర సర్వే నిజాం కాలంలో జరిగింది అని అప్పటి నుంచి భూములు అనేక మంది చేతులు మారి పట్టా ఒకరు పేరుతో ఉండి సాగులో మరొకరు ఉన్న పరిస్థితుల్లో సమగ్ర సర్వే చేసి అనుభవం ఆధారంగా హద్దులు నిర్ణయించి ప్రతి కమతానికీ భూధార్ నెంబర్ ఇచ్చి పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వాలని కోరారు . కొత్తగా ల్యాండ్ ట్రైబ్యునల్ ఆహ్వానించే పరిణామం అన్నారు, అనుభవదారు కాలం తోపాటు కౌలు రైతుల గుర్తింపు కూడా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది అన్నారు.రైతు భరోసా విధివిధానాలు రూపకల్పన పేరుతో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశాలు పేరుతో కాలయాపన చేయకుండా రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని రాంబాబు డిమాండ్ చేశారు, శాటిలైట్ చాయా చిత్రాలు ఆధారంగా రైతు భరోసా ఇవ్వడానికి వానాకాలం పంట, రబీ సీజన్లో పంట ఎలా పరిగణలోకి తీసుకుంటారు అని అన్నారు, స్తానిక వ్యవసాయ అధికారులు సాగు సర్వే ప్రకారం రైతు భరోసా రెండు సీజన్ లో తక్షణమే విడుదల చేసి రైతుల బ్యాంకు ఎకౌంటు కు జమచేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్, దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శులు చింత నిప్పు చలపతిరావు, రచ్చా నరసింహారావు,బిక్కసాని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

టీ మీడియా ,డిసెంబర్ 30, ఆత్మకూర్:

అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాల జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన శుభ సందర్భంగా అమరచింత పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా దేశాయ్ ప్రకాశ్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాషా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యం సాధించాలని ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థిని కీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ, విజయం వైపు లక్ష్యంగా ప్రయాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ దేశాయి మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కళావతమ్మ ఉపాధ్యాయులు విమల జ్యోతి స్వప్న శారద తదితరులు పాల్గొన్నారు.

టిడిపి పార్టీ సభ్యత్వ

- నమోదుకు ప్రత్యేక కార్యచరణ
- పార్లమెంట్ అధ్యక్షులు కేతినేని హరీష్

టి మీడియా,డిసెంబర్ 30, కామేపల్లి :

టీడీపీ సభ్యత్వంతో కామేపల్లి మండలంలో రూ.100 సభ్యత్వంతో రూ.5 లక్షల బీమా తో పాటు పలు రాయితీలు లభిస్తాయి అని టిడిపి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కేతినేని హరీష్,టిడిపి జిల్లా నేత నల్లమోతు రంగారావు తెలిపారు.సోమవారం కామేపల్లి లో వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో టిడిపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు.టిడిపి కార్యకర్తలు పదిలంగా ఉన్నారని,ప్రతి గ్రామంలో టిడిపి సభ్యత్వం నమోదు చేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు.టిడిపి పార్టీ సభ్యత్వం కొరకు రూ.100 రూపాయలు చెల్లించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నేత తోటకూర శివయ్య,పార్టీ నేతలు కొమ్మిన్ని సత్యనారాయణ,ములకలపల్లి నాగేశ్వరరావు,తోటకూరి ఉపేందర్ రావు,పుచ్చకాయల రామకృష్ణ,మల్లికార్జున్,అజ్మీర హరి,నూతలపాటి నాగేశ్వరరావు, గోకర ఉపేందర్,కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్సై ఉమసాగర్

టీ మీడియా, డిశంబర్ 30,వెల్గటూర్ :

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి మండలం ఎస్సై రాపల్లి ఉమసాగర్ మాట్లాడుతూ.నూతన సంవత్సర వేడుకలొ ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా వేడుకలు జరుపు కోవాలని చట్టాన్ని అధిక్రమించిన వారికి జైలు శిక్ష తప్పదని ప్రత్యేక బృందాలతో వెలగటూర్, ఎండపల్లి మండలాల్లో పెట్రోలింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికే సమయంలో యువత నిర్దేశించిన సమయపాలన పాటించాలని మద్యం మత్తులో విచ్చల విడిగా వాహనాలు నడిపి త్రిబుల్ రైడింగ్ చేసిన భయంకరమైన టపాకాయలు కాల్చి , డీజే లు పెట్టి నృత్యాలు చేసి ప్రజలకు ఇబ్బంది కల్గించిన వారిపై చట్ట రిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మైనర్ల కు,తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుంది అని తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ వారికి సహకరించాలని.మద్యం దుకాణాలు ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మూసివేయాలిఅని యువకులు విద్యార్థులు నూతన సంవత్సర వేడుకల్లో నిబంధనలను అతిక్రమించి ప్రవర్తిస్తే వారిపై కేసులు అవుతాయాని వారి బంగారు భవిష్యత్తు ను వారే నాశనం చేసుకునే వారు అవుతారని అన్నారు.వెల్గటూర్ ఎండపల్లి మండలాల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలు

టీ మీడియా ,డిసెంబర్ 30, ఆత్మకూర్:

వనపర్తి జిల్లా అమరచింత మండల పరిధిలోని మస్తీపూర్ శివారు మెయిన్ రోడ్డుపై రెండు బైకులు ఒకరికొకరు బలంగా ఢీకొనడంతో చంద్ర గట్టు చెందిన నల్లారెడ్డి 56 ఈయన చాలా సీరియస్ గా ఉండగా మరొకరు నందిమల్లకు చెందిన నాగరాజు 36 ఈయనకు అక్కడనే కాలు విరిగినట్టు మెయిన్ రోడ్డు పై ఉన్న ప్రయాణికులు తెలిపారు అనంతరం ఆంబులెన్స్ ద్వారా స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ తరలించినట్లు ప్రయాణికులు తెలియపరిచారు.

యుటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

టి-మీడియా,డిసెంబర్ 30, కామేపల్లి :

టిఎస్ యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ను సోమవారం కామేపల్లి ప్రభుత్వ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు శైల ఆవిష్కరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టిఎస్ యుటిఎఫ్ డైరీ నిఘంటువు లాంటి దని,అనేక ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు,ప్రభుత్వ ఆదేశాలు ఈ డైరీలో ఉంటాయని పేర్కొన్నారు. యుటిఎఫ్ డైరీ,క్యాలెండరు ఉపాధ్యాయ రంగానికి దిక్సూచి లాగా ఉంటుందని అన్నారు.అదే విధంగా జిల్లా టిఎస్ యుటిఎఫ్ యూనియన్ నేతలు యం.నర్సింహారావు,శేషయ్య మాట్లాడుతూ నూతన డైరీ అత్యంత ఆకర్షనీయంగా,నూతన జిఓ లతో ఉపాధ్యాయలకు కరదీపిక లా ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ యూనియన్ ప్రతినిధులు ధర్మ,రమేష్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపకూడదు

- ఎస్ఐ రాజారాం

టీ మీడియా, డిసెంబర్ 30,కారేపల్లి:

సింగరేణి మండలంలో నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి మండలం అన్నిచోట్ల పోలీసులు పకడ్బందీ